ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 12-9-2025 సంపుటి : 1 సంచిక :90 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## నేపాల్‌లో భద్రతను ఆధీనంలోకి తీసుకున్న ఆర్మీ సైన్యం




నేపాల్ లో హింస చెలరేగిన క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో పూర్తి తమ ఆధినంలోకి తీసుకున్నట్లు రాత్రి సైన్యం ప్రకటించింది.

నేపాల్ లో హింస చెలరేగిన క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో పూర్తి తమ ఆధినంలోకి తీసుకున్నట్లు రాత్రి సైన్యం ప్రకటించింది. మిగతా 2లో

## రష్యా డ్రోన్లు కూల్చివేత - పొరుగు దేశం వరకూ విస్తరించిన భీకర యుద్ధం?

రష్యా-ఉక్రెయిన్ మధ్య సంవత్సరాల తరబడి హెూరాహెూరీగా యుద్ధం కొనసాగుతోంది.



రష్యా-ఉక్రెయిన్ మధ్య సంవత్సరాల తరబడి హెూరాహెూరీగా యుద్ధం కొనసాగుతోంది. 2022 ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన మిగతా 2లో

## అశ్వత్థామ హతః.. కుంజరః!

కురుక్షేత్ర యుద్ధంలో.. అశ్వత్థామ అనే ఏనుగు మరణిస్తుంది. అయితే.. ద్రోణాచార్యుడిని మట్టుబెట్టడానికి ఇదే మంచి తరుణమని శ్రీకృష్ణుడు భావిస్తాడు.



కురుక్షేత్ర యుద్ధంలో.. అశ్వత్థామ అనే ఏనుగు మరణిస్తుంది. అయితే.. ద్రోణాచార్యుడిని మట్టుబెట్టడానికి ఇదే మంచి తరుణమని శ్రీకృష్ణుడు భావిస్తాడు. మిగతా 2లో

## జగన్‌ను తిడితే పదవులు వస్తాయని పోటీ పడుతున్నారు




- జగన్ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ద్వారా పదవులు వస్తాయని పలువురు నేతలు పోటీ పడి మరీ నోరు పారేసుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.
- జగన్ కాలిగోటికి సరిపోని వారు కూడా ఆయన్ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు.
- ఇలాంటి విమర్శల స్థాయి గుర్తించాల్సిన ఉందని పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు బావిలో దూకి చావాలి

**కుప్పంలోనే రైతులు ఆగచాట్లు పడుతున్నారు**

**ఇది చంద్రబాబు పాలన వైఫల్యానికి నిదర్శనం**

**నాడు రైతులకు లేని కష్టాలు నేడు ఎందుకొచ్చాయి?**

**రాష్ట్ర ప్రజలకు సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

ఏపీలో సంపద సృష్టిస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తుల్ని పప్పు, బెల్లాలకు అమ్మేస్తున్నారని, ఆయన ఏదైనా బావిలో దూకి చావాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో పరిస్థితులు చూస్తోంటే అసలు ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు.

సీఎం సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్షేమం లేదు.. అభివృద్ధి లేదని, సూపర్ సిక్స్ ను అమలు చేశామని సీఎం అబద్ధాలు చెప్తూ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

దోచుకో, పంచుకో, తినుకో అన్న చందంగానే ప్రభుత్వం తీరు ఉందని ధ్వజమెత్తారు.

2019 వరకూ చంద్రబాబు మూడుసార్లు సీఎంగా చేసినా ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని విమర్శించారు.



చంద్రబాబు మూడుసార్లు సీఎం అయ్యారని.. కానీ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి అయినా తీసుకొచ్చారా? ప్రజలకు వైద్య విద్య అవకాశాలు పెంచే మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబే అని ఫైర్ అయ్యారు. 2019కి ముందు రాష్ట్రంలో కేవలం 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని చెప్పారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను, వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఏపీలో సంపద మిగతా 2లో

## రైతాంగం అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా..?




- వ్యవసాయ శాఖ, రైతాంగం అభివృద్ధిపై మాజీ సీఎం జగన్ ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా..? అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.
- కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు విచిత్రంగా ఉన్నాయని విమర్శించారు.
- రైతు పేరు చెప్పడానికి జగన్ అర్హుడు కాదని కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇక్కడ ఉన్నది సీబీఎన్, పవన్ కల్యాణ్'

**ఏ హెూదా అయినా ప్రజలు ఇవ్వాల్సిందే**

వైసీపీ అధినేత జగన్ ను నమ్మితే నాశనమేనని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక సందేశం ఇచ్చారు.

రాష్ట్రంలో జగన్ పార్టీ ఉనికి కోల్పోందని, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



వైసీపీ అధినేత జగన్ ను నమ్మితే నాశనమేనని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక సందేశం ఇచ్చారు. 'సూపర్ సిక్స్... సూపర్ హిట్' సభలో పాల్గొన్న ఆయన.. గత ఐదేళ్లలో జరిగిన అరాచకాలు, దౌర్జన్యాలను గుర్తు చేసి మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ పార్టీ ఉనికి కోల్పోందని, ఫేక్ రాజకీయాలు చేస్తోందని మిగతా 2లో

## 'ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు'




ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, కొత్తగా ఏర్పడ్డ మునిసిపాలిటీ ఏదులాపురం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఏదులాపురం మునిసిపాలిటీ తెల్దారుపల్లి, మద్దులపల్లి లలో మంత్రి పర్యటించారు.

ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, కొత్తగా ఏర్పడ్డ మిగతా 2లో

## నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది

**'సూపర్ సిక్స్' సూపర్ హిట్ అనడం సిగ్గుచేటు**

సూపర్ సిక్స్ పథకాలపై కూటమి ప్రభుత్వానిది కొండంత ప్రచారం

తల్లికి వందనం పథకంలోనూ లక్షలాది మందికి అన్యాయం జరిగిందని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు.



ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండానే మిగతా 2లో

గ్రూప్ - 1 పరీక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా నిర్వహించిందో

## హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తోంది



- ఈ సంవత్సరం మొదట్లో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు నిర్వహించింది
- ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతో పాటు మెరిట్ లిస్టు ను సైతం టీజీపీఎస్సీ విడుదల చేసింది.. మిగతా 2లో

పాలమూరు బిడ్డ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును

## ఎందుకు పూర్తి చేయలేదు..?

**దమ్ముంటే లై డిటెక్టర్ టెస్ట్ చేయండి**

**మీ మామ పేరు పెట్టి పడావు పెట్టావు**

**కాళేశ్వరంపై హంగామా చేస్తూ.. ఆ ప్రాజెక్టు పేరు ఎందుకు ఎత్తవు..?**

పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలు ఆడో ..మగో చెప్పుకోలేని పరిస్థితి

ఫార్ములా ఈ-రేసు కేసు లో 9 నెలల పాటు సుదీర్ఘంగా విచారణ చేపట్టిన ఏసీబి అధికారులు తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.

.కేసులో నిందితులుగా ఉన్న వారిపై చార్జిషిట్ దాఖలు చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం రిపోర్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వద్దకు చేరింది.

ఈ నేపథ్యంలోనే ఫార్ములా ఈ-రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

తాను మొదటి నుంచి ఫార్ములా ఈ రేసు కేసు లొట్టపీసు కేసు అనే చెబుతున్నానని కామెంట్ చేశారు.

ఒకవేళ రేసు నిర్వహణలో అవకతవకలు జరిగి ఉంటే.. దమ్ముంటే సర్కార్ తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కి మీడియా ఎదుటే లై డిటెక్టర్ టెస్ట్ చేయించాలని సవాల్ విసిరారు.

అప్పుడు ఎవరు అబద్ధాలు ఆడుతున్నారో తేలుంతుందని అన్నారు.

చార్జిషీట్ అనేది ప్రొసీజర్‌లో ఓ భాగమేనని కొట్టిపడేశారు.



పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుతో ఆయనకున్న సంబంధం ఏమిటో ..? ప్రజలకు తెలుసు. ప్రాజెక్టుకు మాత్రం జైపాల్ రెడ్డి పేరు పెట్టారు. మీ మామగారి పేరు పెట్టి కూడా పనులను ఆపేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా పడావు పెట్టి.. ఈ ప్రాంత ప్రజల నోళ్ళల్లో మన్ను కొడుతున్నారు అని కేటీఆర్ ఆరోపించారు.

ఫార్ములా ఈ-రేసు కేసు లో 9 నెలల పాటు సుదీర్ఘంగా విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు తుది నివేదికను మిగతా 2లో

## మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు




- మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌తో మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.
- గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు.. మిగతా 2లో

# బాల్య వివాహాలు నివారించాలని ప్రతిజ్ఞ

శ్రీ కాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

సమాజంలో బాల్య వివాహాలను నివారించడానికి ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 12వ తారీకు నుండి 14 వ తారీకు వరకు గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ కార్యక్రమాన్ని చేస్తున్నామని ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజారెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలో మత గురువులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ లోని భాగంగా శ్రీకాళహస్తిలోని షిరిడి సాయిబాబా మందిరంలో పురోహితులు , ఆలయ సిబ్బంది మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ తో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ వివాహాలు జరగడానికి వేదికైనటువంటి దేవాలయాలు, మసీదులు మరియు చర్చిలలో బాల్య వివాహాల పైన అవగాహన కల్పించడం చాలా మంచి కార్యక్రమమని వివరించారు. మత పెద్దలతో బాల్యివాహాల గురించి చర్చించి వారి ద్వారా సమాజానికి సందేశం ఇప్పించగలిగితే ప్రజల్లో అవగాహన మరికొంచెం పెరుగుతుందన్నారు.




దేవాలయాల్లో పురోహితులు మరియు ఆలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరించి బాల్య వివాహాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన కఠినంగా ఖండిస్తామని ఈ కార్యక్రమం ద్వారా వారు తెలియజేయడం చాలా సంతోష్కర విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ స్వామి, ఆలయ సెక్రటరీ నాగరాజు నాయుడు, జగదీష్ రెడ్డి, టీఎస్ రామగుప్త, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ భాగ్యలక్ష్మి, టి.మరియమ్మ, ఎం సుకన్య, ఎస్ మంజుల, పి హరిత, ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ చందమామల కోటయ్య,లత, మోహన్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ గ్రాండ్ సక్సెస్

# మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు

- కృత్రిమ ఎరువుల కొరత కూడ వైసిపి వారి సృష్టే

గాయత్రి వార్తలు, శ్రీ కాళహస్తి: (రిపోర్టర్ మద్దిమడుగు మునిరత్నం)

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీల్లో భాగంగా ఏడాదిన్నర కాలంలోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని, తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని మాజీ ఎమ్మెల్యేఎస్సీవీ నాయుడు విలేకరుల సమావేశంలో అన్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అనంతపురంలో సంయుక్తం గా నిర్వహించిన



సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్వి నాయుడు హర్షం వ్యక్తం చేశారని ఇదే పంథాలో సూపర్ సిక్స్ పథకాలలో మిగిలినవి కూడ త్వరగా పూర్తి చేసి, మరోసారి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. అయితే కొంతమంది వైసీపీ నేతలు ప్రజల్లో, రైతుల్లో ఆందోళన రేకెత్తించే రీతిలో అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయడం లేదంటూ తాజాగా వైసిపి నాయకులు పోరుబాట పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం తగదన్నారు. రైతంగానికి అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని వైసిపి నేతలు చేప్పే బురిడీ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితువు పలికారు.

# శ్రీకాళహస్తి ఆలయానికి 10 కోట్లు నష్టం..? మాజీ ఆలయ చైర్మన్

గాయత్రి వార్తలు, శ్రీకాళహస్తి: (రిపోర్టర్ - మద్దిమడుగు మునిరత్నం)

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో శానిటరీ కాంట్రాక్టు వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాత టెండర్ గడువు ముగియకముందే కొత్త కాంట్రాక్టును అధిక మొత్తానికి కేటాయించడం ద్వారా ఆలయానికి రూ 10 కోట్లకు పైగా నష్టం వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముక్కంటి హుండీ ఆదాయానికి గండి కొట్టడమేనని ఆయన ప్రశ్నించారు. గతంలో యశ్వంత్ ఎంటర్ప్రైజెస్ వారు నెలకు రూ 36.99 లక్షలకు శానిటరీ పనులు నిర్వహిస్తూ ఉండేదని, కానీ వారి కాంట్రాక్టు గడువు ఇంకా 2026 ఆగస్టు 26 వరకు ఉందని గుర్తు చేశారు. అయితే ఆలయ ఈ.ఓ బాపిరెడ్డి హడావుడిగా కొత్త టెండర్ నిర్వహించి, పద్మావతి ఎంటర్ ప్రైజెస్ వారికి నెలకు రూ 76.66 లక్షలకు ఖరారు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పాత కాంట్రాక్టుతో పోలిస్తే ఇది నెలకు రూ 40 లక్షలు అధికమని, రెండేళ్లలో దాదాపు రూ. 10 కోట్లకు పైగా ఆలయానికి నష్టం వాటిల్లుతుందనే విషయం మీకు తెలియదా అన్నారు. మళ్ళీ దీనికి అదనంగా టెండర్ వ్యయంపై 18 శాతం జీఎస్టీ కలిపితే నెలవారీ వ్యయం మొత్తం రూ 94. 51 లక్షలకు చేరుకుంటుందని వాపోయారు. ఎక్కడైనా పరిపాలన అధికారులు రీ-టెండర్ చేయాల్సివస్తే పాత ధర కంటే, అదే పనిని క్వాలిటీగా తక్కువ ధరకు ఎవరు చేస్తారో వారికి కాంట్రాక్టు ఇస్తారని, కానీ ఇక్కడ ఎవరి స్వలాభం ఆశించి, గత టెండర్ కన్నా ఏకంగా మూడు రెట్లు ఎక్కువగా వేసినవారికి ఇవ్వడం వెనుక మతలబు ఏమిటని ఈ.ఓ ని ప్రశ్నించారు. ఈ విధానం ఎలా ఉందంటే కాంట్రాక్టర్ల యొక్క జేబులు నింపేలా, భక్తుల వేసే కానుకలను కావాల్సిన వాళ్లకు దోచిపెట్టడమే కదా అని విమర్శించారు. ఆలయ అధికారులు మరియు పాలకులు ఎప్పుడు కూడ భక్తుల విరాళాలకు జవాబుదారీగా ఉండాలని, కానీ ప్రస్తుత వ్యవహారం దానికి విరుద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఈ మధ్యకాలంలో మా పాలనలో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని చెబుతున్నప్పుడు, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలే గానీ అందుకు విరుద్ధంగా కోట్ల రూపాయల దేవుని సొమ్మును కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేయడం ఏంటని ప్రశ్నించారు. కనుక వెంటనే ఈ కొత్త టెండర్‌ను రద్దు



చేసి, పాత టెండర్‌నే కొనసాగించాలని అంజూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇదే విధంగా కొనసాగితే రాబోయే సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ టెండర్లలో కూడా భారీ దోపిడీ జరిగే అవకాశం ఉందని, భక్తుల వేసే కానుకలు, కాంట్రాక్టర్లకు కాకుండా పారదర్శకంగా ఖర్చు చేయాలని ఆయన కోరారు. దొడ్డిదారిన కాంట్రాక్టర్లకు దోచిపెట్టే ఈ విధానాలను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి బాధ్యతగా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానాలను ప్రజలు, భక్తులు అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :( రిపోర్టర్ : చిత్తూర్ రంజిత్ )

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 60 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్




ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. పేదలు, కార్మికులు, దూర ప్రయాణాలు చేసి వచ్చిన యాత్రికులు కడుపునిండా భోజనం చేశారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధకులు పేట బ్రదర్స్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహేష్ ,ప్రదీప్ కుమార్, మనీ, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, సాయి, యాసీన్ భాష, రాజా, కత్తిమని, సుబ్రహ్మణ్యం,

వీర మహిళలు బత్తెమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తికి జనసేన ఎమ్మెల్యేలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: (రిపోర్టర్ - మద్దిమడుగు మునిరత్నం)



ఈరోజు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరిని జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి స్వాగతించారు. ఎమ్మెల్యేలకు స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేలకు ఆశీర్వాదం చేసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు, చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, మాధవ మహేష్, గరికపాటి చంద్ర, ఈర్ల చిరంజీవి, కవిత, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నగిరి ఎమ్మెల్యేని కలిసిన కన్నవరం హరిబాబు

గాయత్రి వార్తలు, శ్రీకాళహస్తి: (రిపోర్టర్: మద్దిమడుగు మునిరత్నం)



తెదేపా రాష్ట్ర గాండ్ల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నవరం హరిబాబు మరియు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జిలు నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి సంబంధించిన కలంకారి పటాన్ని ఆయనకు అందజేశారు. అలాగే, శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను కూడా ఆయనకు అందజేసినట్లు కన్నావరం హరిబాబు తెలిపారు. శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్‌తో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించినట్లు ఆయన వెల్లడించారు.

గాయత్రి వార్తలు,



కుక్కునూరు లోని ఎస్టీ హైస్కూల్ విద్యార్థులకు మహిళల రక్షణ మరియు సైబర్ నేరాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాల రకాలు, వాటి నుండి రక్షణ చర్యలు, మహిళల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై వివరంగా తెలియజేయడం జరిగింది.ఇ కార్యక్రమం లో కుక్కునూరు గారు. రాజారెడ్డి గారు స్కూల్ గారు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 7 దేవస్థానాలకు ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించిన ప్రభుత్వం

గాయత్రి వార్తలు,

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవస్థానం, తిరుపతి. శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, సామర్లకోట, కాకినాడ జిల్లా. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, అమలాపురం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.- శ్రీ వీరేశ్వరస్వామి వారి దేవస్థానం, మురమళ్ళ గ్రామం, అంబేద్కర్ కోనసీమ జిల్లా. - శ్రీ అస్వర్త నారాయణ భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, ఏ.పప్పూరు గ్రామం, అనంతపురం జిల్లా.- శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం, నందవరం గ్రామం, నంద్యాల జిల్లా.-శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం, పొన్నూరు, గుంటూరు జిల్లా.

# ఉపరాష్ట్రపతికి శుభాకాంక్షలు తెలిపిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: ( రిపోర్టర్: రంజిత్ చిత్తూర్)



భారత 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి. రాధాకృష్ణన్ ని ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో ఈ రోజు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మీ ప్రజాజీవిత ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానన్నారు.
సమాజంలోని అణగారిన వర్గాల సాధికారత కోసం తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి దిశానిర్దేశకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టుల నుంచి నీటి ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# ఏపీఎస్ఆర్టీసీలో పదవ తరగతి అర్హతతో ఉద్యోగాల




-పోస్టులు: డ్రైవర్
-మొత్తం ఖాళీలు: 1500
- అర్హత: కనీసం 10వ తరగతి పాస్ అవ్వాలి.
- పని ప్రదేశం: ఏపీ రాష్ట్రవ్యాప్తంగా పని చేయాల్సి ఉంటుంది.
- వయస్సు: 22 సం౹౹ల నుంచి 35సం౹౹ల ఉండాలి. అభ్యర్థులకు 5 ఏళ్ల వయో సడలింపు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 45 ఏళ్ల వరకు)
డ్రైవింగ్ అనుభవం:
కనీసం 18 నెలల హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ అనుభవం అవసరం. లైసెన్స్ ఉండాలి.

**డ్యూటీ రకం:**
ఆన్-కాల్ (తప్పనిసరిగా అవసరమైనప్పుడు మాత్రమే పిలుస్తారు)
- శాలరీ: రూల్స్ ప్రకారం ఉంటుంది.
-దరఖాస్తుల ప్రారంభతేదీ: ఆగస్టు 15, 2025
-ఫిజికల్ స్టాండర్డ్స్:

**కనీస హైట్:**
160 సెం.మీ (5.2 అడుగులు) ఆరోగ్యంగా ఉండాలి. తెలుగు చదవడం, అర్థం చేసుకోవడం రావాలి.

**దరఖాస్తు విధానం:**
మీకు దగ్గరలో ఉన్న డిపోకి వెళ్లడం అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తీసుకెళ్లడం అక్కడే డ్రైవింగ్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేయడం.
- డిపోకి వెళ్లేటప్పుడు ఈ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలి:
- 3 పాస్పోర్ట్ సైజు ఫోటోలు
-డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్
-10వ తరగతి మెమో
- డ్రైవింగ్ లైసెన్స్ (వ్యాలిడ్ అయి ఉండాలి)
-ఫిట్నెస్ సర్టిఫికేట్ ( నుంచి పొందినది)
- కుల సర్టిఫికెట్ (ఉంటే మాత్రమే)
-ఎక్స్ సర్వీస్ మెన్ సర్టిఫికేట్ (ఉంటే మాత్రమే)

**ఎంపిక విధానం:**
-ఈ ఉద్యోగం కోసం ఎలాంటి వ్రాత పరీక్ష ఉండదు. కింది మూడు దశల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. - మొదట డ్రైవింగ్ టెస్ట్, తరువాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్, చివరగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేసి డ్రైవర్ పోస్టులకు ఎంపిక చేస్తారు.

**డ్రైవింగ్ టెస్ట్:**
ట్రాన్స్పోర్ట్ అధికారులు మీ డ్రైవింగ్ స్కిల్స్ చెక్ చేస్తారు.
- ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్: హైట్, ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. -డాక్యుమెంట్ వెరిఫికేషన్: మీరు సమర్పించిన డాక్యుమెంట్లను జాగ్రత్తగా పరిశీలిస్తారు.

# మాధాపూర్‌లోనీ ఎంపిపి స్కూల్‌కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేజి నిర్మాణం.




మాధాపూర్‌లోని ఎంపిపి స్కూల్‌లో విద్యార్థుల కోసం స్టేజి నీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్మించారు. ఈ స్టేజీని గురువారం రోజు లయన్స్ జిల్లా గవర్నర్ 320%ణ% లయన్ అమర్‌నాథ్ రావు ప్రారంభించారు. ఈ నిర్మాణానికి లయన్ గిరిజా రెడ్డి, డా. పి. సీత, జయశ్రీ మూర్తి, జ్వాల వైష్ణవి, మండవ శిల్ప విరాళాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ కోనేరు రామసుందరి,, కార్యదర్శి లయన్ రిందా దేవి, స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు సమన్వయ పరిచారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసింహరాజు, రామమోహనర్ సౌభాగ్య, మర్రి ప్రవీణ్, ఈ.వి. రమణ ఆర్.ఎస్. తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన ఈ షెడ్, విద్యాభివృద్ధి పట్ల లయన్స్ క్లబ్ చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల హితమే లయన్స్ అభిమతం గా ఎన్నో సంవత్సరాలనుండి పిల్లలు ఎండకు, వానకు మధ్యాహ్న భోజనం మట్టి లో చేస్తున్న పిల్లలు పరిస్థితి గమనించి, పరిశీలించి ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న భావం తో దాతృత్వం తో ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ వారికి స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతిఅర్జున్,ప్రధానోపాధ్యాయులు బస్వలింగం,ఉపాధ్యాయులు సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య టీచర్, పాల్గొన్నారు.




# అశుభ గ్రహాధిపతి..జగనే అంటున్న టీడీపి నాయకులు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
వాళ్ళు సచ్చిపోవాలి, వీళ్ళు సచ్చిపోవాలి, అది నాశనం కావాలి,దాన్ని పడగొట్టేస్తా,దీన్ని పడగొట్టేస్తా అని ఎప్పుడూ అపశకునం మాటలు మాట్లాడే జగన్ రెడ్డి విశ్వంలోని అశుభ గ్రహానికి అధిపతిలా ప్రవర్తిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. నాడు ఎన్నికల సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రకటించిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలు అన్నీ కూడా అర్హులైన వారికి అందజేసి, సూపర్ సక్సెస్ అయిన సందర్భంగా నిన్నటి రోజు అనంతపురంలో నిర్వహించిన సభకు ప్రజలు లక్షలాదిగా తరలి రావడాన్ని చూసి ఓర్చుకోలేక జగన్ రెడ్డి మతి భ్రమించి శాపనార్థాలు పెడుతున్నాడని, అతని నోటి వెంట అశుభాలు తప్ప శుభ వాక్యాలు రావని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణం సాకుగా చూపి వివిధ సంస్థల నుండి పొందిన రుణాలను దారి మళ్ళించి తమ సొంత అవసరాలకు వాడుకొని, మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు చొరవతో కేంద్ర ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగ అవసరాల కోసం మునుపెన్నడూ లేని విధంగా యూరియాను కేటాయించడం, దానిని సకాలంలో అన్న దాతలకు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే,లేని యూరియా కొరతను సృష్టించి జగన్ రెడ్డి రైతు లలో గందరగోళం ఏర్పడేలా చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని తీవ్రంగా ఆరోపించారు. కనీస మానవతా విలువలు కూడా లేకుండా ఎదుటి వారి మరణాన్ని కోరుకునే జగన్ రెడ్డి నిన్నటి రోజు చంద్రబాబు, పవన్ మరియు అచ్చెన్నాయుడులు చనిపోవాలని కోరుకోవడం అతని రాక్షస మనస్తత్వాన్ని తెలియజేస్తున్నదని ఆరోపించారు. ఒకరి మరణాన్ని కోరుకోవడం కన్నా, పది మంది బ్రతకాలని కోరుకునేలా జగన్ రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలని హితవు పలుకుతూ, ఇదే విధంగా ప్రవర్తిస్తే రాబోయే రోజులలో ఇప్పుడు ఉన్న పదకొండు కూడా లేకుండా పోయే పరిస్థితులు ఎదురైనా ఆశ్చర్యం లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి,వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నేపాల్ నుంచి తెలుగువారిని రక్షించడంలో నారా లోకేష్ గారి పాత్ర అపూర్వం

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**



**కావలి: గాయత్రి వార్తలు**
నేపాల్‌లో జరుగుతున్న అల్లర్ల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర అపూర్వమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేపాల్‌లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు ఉన్నారని తెలిసిన వెంటనే లోకేష్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారని ఎమ్మెల్యే వివరించారు. రియల్టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన లోకేష్ , బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని ఆయన తెలిపారు. ఎక్కడ చిక్కుకుపోయారో వారి లొకేషన్ కోఆర్డినేట్లు, మ్యాప్‌లు సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలను కల్పించేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఈ చర్యలతో మానవతా విలువలను నిలబెట్టిన లోకేష్ , కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడైనా తెలుగువారికి అపద కలిగితే ముందుండి సాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మరోసారి నిరూపించారన్నారు. జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లకు బలైన తెలుగు యువకులను రక్షించడంలోనూ లోకేష్ ముందుండి కృషి చేశారన్నారు. ఇప్పుడు నేపాల్‌లో చిక్కుకున్న వారిని రక్షించడంలోనూ అదే తపనతో ముందుకు వచ్చారన్నారు. కానీ, ఈ సున్నితమైన సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం కనీస స్పందన కూడా రాలేదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడిన వారిని స్వదేశానికి రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు అదే సంప్రదాయాన్ని లోకేష్ కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేపాల్‌లో ఆపదలో చిక్కుకున్న ఒక్కో తెలుగు వ్యక్తిని సురక్షితంగా స్వదేశానికి చేర్చడంలో లోకేష్ కృషి విశేషమని, ఈ ఘటనతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి మరోసారి భరోసా కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించేందుకు సమిష్టిగా పనిచేయాలి

**- టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**
**- శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట**

**తిరుమల,సెప్టెంబర్ 11, గాయత్రి వార్తలు :**
( రిపోర్టర్: రంజిత్ చిత్తూరి) శ్రీవారి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలని టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరుగనున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలపై గురువారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శాఖలవారీగా ఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్రహ్మోత్సవాలకు చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. ఈవో మాట్లాడుతూ, పారిశుద్ధ్యానికి పెద్ద పీట వేయాలని ఆయన వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మాడ వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు అదనంగా అవసరమైనంత సిబ్బందిని తీసుకోవాలని ఆదేశించారు. గరుడ వాహనం రోజున సీనియర్ అధికారులకు మాడవీధుల్లో విధులు కేటాయించి భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరించాలన్నారు. గ్యాలరీలల్లోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో అవసరమైన మేరకు వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుపతిలో కూడా ప్రత్యేక



పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. నాదనీరాజనం వేదికపై పేరొందిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసులతో సమన్వయం చేసుకుని కామన్ కమాండ్ సెంటర్ ద్వారా తిరుమలలోని భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. చిన్న పిల్లలు తప్పిపోకుండా జియో ట్యాంగింగ్ విరివిగా చేపట్టరన్నారు. 4వేల సీసీ కెమెరాలతో పాటు అదనంగా అవసరమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు భక్తుల సౌకర్యార్థం అవసరమైన అంబులెన్సులు, మెడికల్, పారా మెడికల్ బృందాలను సిద్ధం ఉంచుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో టీటీడీ టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, సీఈ శ్రీ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# ములకలపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రార్థన కరువు

**- ప్రధానోపాధ్యాయుడు పూర్ణ చందర్ రావు నిర్లక్ష్యం**
**- పరిశుభ్రత పాటించని పాఠశాల తీరు**
**- విద్యార్థులకు ప్రతిజ్ఞ ఏర్పాటు చేయని వైనం**
**- దుమ్ములోనే విద్యార్థులు కూర్చవలసిన పరిస్థితి**

**గాయత్రి వార్తలు :**
మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ స్కూల్లో గురువారం రోజున పాఠశాల ప్రారంభ సమయం తొమ్మిది గంటలకు ప్రార్థన (ప్రేయర్) నిర్వహించలేదు. సమయానికి ప్రధానోపాధ్యాయుడు పూర్ణ చందర్ రావు వచ్చినా కూడా ప్రేయర్ ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. వచ్చి ఆఫీసు రూమ్లో కూర్చోవడమే తప్ప ప్రార్థన గీతం ఏర్పాటు చేయలేదు. ఇటీవల కాలంలో ప్రతిజ్ఞ ఏర్పాటు చేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా పాఠశాల పరిశుభ్రత అధ్వానంగా ఉంది. తరగతి గదులు శుభ్రం చేయడం లేదు. దుమ్ములోనే విద్యార్థులు కూర్చవలసిన పరిస్థితి. ఎంపీపీఎస్ పాఠశాలలో ఐదు రూములు ఉన్న కేవలం రెండు రూములలోనే పాఠశాల నిర్వహణ జరుగుతుంది. ప్రధానోపాధ్యాయులు కాకుండా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే ఉండడం వల్ల ఒకటి నుండి మూడు వరకు ఒక రూమ్ లో, నాలుగు ఐదు ఒక రూమ్లోనే ఉండడంవల్ల విద్యార్థులు అయోమయ స్థితిలో ఉండి ఏమీ అర్థం కావడం లేదని తల్లిదండ్రులతో వాపోతున్నారు. ఒకప్పుడు పాఠశాల ఎట్లుండే ఇప్పుడు ఏ విధంగా ఉంటుంది అని తల్లిదండ్రుల తీరు వర్ణనాతీతం. మండలంలోని అనేక పాఠశాలలో ఇదేవిధంగా ఉంది. అధ్యాపకులకు సమయాభావన లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం గురించి మండల విద్యాశాఖ అధికారిని చరవాణి ద్వారా అడగగా మండలంలో ఉన్న అన్ని పాఠశాలల్లో నిర్లక్ష్యం పాటించే పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

